ప్రజాశక్తి

మంగళవారం 11 నవంబర్ 2025 | 5 | అనంతపురం

'దుర్గం' ఇన్‌ఛార్జి మున్సిపల్ ఛైర్మన్‌గా తిమ్మప్ప

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

తిమ్మప్పకు నియమకపత్రాన్ని అందజేస్తున్న కమిషనర్

కళ్యాణదుర్గం మున్సిపల్ ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా హరిజన తిమ్మప్ప నియమితులయ్యారు. ఈమేరకు నియామక ఉత్తర్వులను కమిషనర్ వంశీకృష్ణభార్గవ్ సోమవారం తిమ్మప్పకు అందజేశారు. కౌన్సిల్ మీటింగ్ నిర్వహణలో నిర్లక్ష్యం, విధి నిర్వహణలో బాధ్యత లేకపోవడం, అభివృద్ధికి ఆటంకంగా మారారని గతంలో ఉన్న మున్సిపల్ ఛైర్మన్ రాజ్‌కుమార్‌ను తొలగిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి విధితమే. దీంతో పాలన సౌలభ్యం కోసం స్థానిక సిఎం, డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రితో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చర్చించి ఇది వరకే మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా ఉన్న తిమ్మప్పకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. బాధ్యతలు స్వీకరించిన తిమ్మప్పను తోటి కౌన్సిలర్లు, టిడిపి నాయకులు సన్మానించి అభినందించారు.



లెక్కా లేదు.. జమా లేదు..!

- పనులెక్కడో తెలియదు.. డబ్బులు మింగేశారు
- ఒక్క పంచాయతీలోనే రూ.71 లక్షలు స్వాహా
- చనిపోయిన వారి పేరున బిల్లులు
- సామాజిక తనిఖీల్లో వెలుగులోకి 'ఉపాధి' అవినీతి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కూలీలు, నిరుపేదల కష్టార్జితానికి దక్కాల్సిన డబ్బులను కొంత మంది ఉద్యోగులు, వారి వెనకున్న నేతలు కలిసి దోచేసుకుంటున్నారు. దోపిడీకి లెక్కా లేదు జమ లేదు. ఎంత వీలు పడితే అంత మేసేసే కార్యక్రమం ఉపాధి హామీ పథకంలో జరుగుతుండటం గమనార్హం. ఈ అవినీతి బాగోతాలు సామాజిక తనిఖీల్లో వెలుగులోకి వచ్చాయి. ఈ ఏడాది జరిగిన సామాజిక తనిఖీలను పరిశీలించినప్పుడు రెండు పంచాయతీల పరిధిలోనే లక్షల రూపాయల్లో అవినీతి జరిగిందన్నది స్పష్టమైంది. శెట్టూరు మండలం కనుకూరు, గుమ్మగట్ట మండలం బేలోడులో జరిగిన సామాజిక తనిఖీల్లోని వెలుగులోకి వచ్చిన అవినీతి బాగోతాలు ఈ విధంగానున్నాయి.

పనులెక్కడో తెలియదు..డబ్బులు మాత్రం రూ.71 లక్షలు మింగేశారు

శెట్టూరు మండలం కునుకూరు గ్రామంలో ఈ ఏడాది సెప్టెంబరు మాసంలో సామాజిక తనిఖీ జరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఈ గ్రామం పరిధిలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ బృందం పరిశీలించింది. ఇందులో చూస్తే మొత్తం రూ.2.19 కోట్ల విలువైన పనులు ఆ ఏడాదిలో జరిగాయి. ఇందులో మొత్తం 305 పనులు జరిగాయి. అయితే ఇందులో 40 పనులు మాత్రం ఎక్కడ జరిగాయో పని చేయించిన వారికి కూడా తెలియదు. పనిచేసినట్టు మాత్రం ఎంబుక్‌లో రికార్డు చేశారు. ఎవరు... ఎక్కడ పనిచేసారన్న

వివరాలు కూడా లేకుండానే ఎంబుక్ రికార్డు చేసి రూ.71.5 లక్షలు బిల్లు చేశారు. ఇక పనిచేసినట్టు నాటే బోర్డు ఏర్పాటు చేసినట్టు చూపించి రూ.2.30 లక్షలు కాజేశారు. అటువంటి బోర్డు ఏదీ ఆ ప్రాంతంలో కనబడడనట్లు సామాజిక తనిఖీలో తేలింది. ఇక మామిడి మొక్కలు ఇచ్చినవి తక్కువ... బిల్లులు చేసినవి ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ రకంగా ఈ ఒక్క పంచాయతీ పరిధిలోనే దాదాపు సగం డబ్బులకు లెక్క జమలేకుండా ఉన్నట్టు తేలింది.

చనిపోయిన వ్యక్తి పేరున డబ్బులు డ్రా

ఇక శెట్టూరు మండలం బేలుడోలో మరిన్ని చిత్రాలున్నాయి. ఈ గ్రామంలో చనిపోయిన వ్యక్తి ఉపాధి హామీ పనికొచ్చి ఆయనకు బిల్లులు ఇచ్చినట్టు రికార్డుల్లో చూపించారు. ఆయన పేరు మీద రూ.3300 డ్రా చేశారు. ఇక ఇంకుడు గుంత నిర్మించామని రికార్డుల్లో నమోదు చేసి రూ.4.93 లక్షలు కాజేశారు. వారు నమోదు చేసిన ప్రాంతంలో ఇంకుడు గుంత ఆనవాళ్లు కూడా కనిపంచకపోవడం గమనార్హం. తిప్పేస్వామి అనే రైతు పొలంలో ఫారం పాండ్ తవ్వామని రూ.26256 డబ్బులు కాజేశారు. యల్లప్ప అనే రైతు పొలంలో రూ.31 వేలు, లక్ష్మిరెడ్డి పొలంలో రూ.27 వేలు ఇలా రైతుల పొలాల్లో పారం పాండ్ తవ్వినట్టు చూపించారు. అక్కడ అటువంటి ఆనవాళ్లులేవు. ఇక ఈ గ్రామంలో చేసిన పనికంటే నమోదు అధికంగా ఉంది. ఈ రకంగా ఈ పంచాయతీ పరిధిలో రూ.30 లక్షల వరకు అదనపు చెల్లింపులు జరిపినట్టు సామాజిక తనిఖీల్లో తేలింది. ఇంకా కొన్ని మండలాల్లోనే సామాజిక తనిఖీ జరిగింది. ఇంకా అనేక మండలాల్లోనూ, పంచాయతీల్లోనూ జరగాల్సి ఉంది. ఇవన్నీ జరిగితే ఏ మేరకు అవినీతి బండారం బయటకు వస్తుందో చూడాల్సి ఉంది.

కుష్టువ్యాధిపై అవగాహన కల్పించండి : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పోస్టర్ల ఆవిష్కరణలో అధికారులు

జిల్లాలో కుష్టువ్యాధిపై ఉన్న అపోహలపై ప్రజలకు అవగాహన కల్పించి వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్‌లో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై జిల్లాస్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కుష్టువ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో నవంబర్ 17 నుంచి 30వ తేదీ వరకూ వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. సర్వేలో కుష్టువ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్యం అందించాలన్నారు. కుష్టువ్యాధి లక్షణాలను ప్రాథమిక ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్యసేవలు అందిస్తే ఆరుమాసాల్లో పూర్తిగా నయమవుతుందన్నారు. జిల్లాలోని ప్రతివ్యక్తికీ కుష్టువ్యాధి పరీక్షలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఇబి దేవి, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ జిల్లా అధికారిణి జయలక్ష్మి, డిఎన్ఎంఒ గంగాధర్‌రెడ్డి, పిఎంఒ నాగన్న, డిపిఎంఒ రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ సంబరాలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సెంట్రల్ యూనివర్శిటీలో సంబరాలు చేసుకుంటున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భారతవిద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్సిటీ జేఎన్‌యు, పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలలో విద్యార్థి ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ గెలుపొందిన సందర్భంగా సోమవారం సెంట్రల్ యూనివర్శిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ సెంట్రల్ కమిటీ మెంబర్ ఓతురు పరమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సెంట్రల్ యూనివర్సిటీ అధ్యక్షురాలు అన్న హనన్ మాట్లాడుతూ విద్యార్థి ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ దేశానికే అవసరమన్నారు. విద్యార్థుల సమస్యల కోసం అలుపెరగని పోరాటం చేస్తూ సెంట్రల్ యూనివర్సిటీలలో ఎస్ఎఫ్ఐ జయకేతనం ఎగురవేసిందన్నారు. దేశంలో సెంట్రల్ యూనివర్సిటీలో ఆర్ఎస్ఎస్ చేతిలో కీలుబొమ్మలుగా మారాయని ఇది పసిగట్టినటువంటి విద్యార్థులు ఎస్ఎఫ్ఐ, ఇతర ఆర్గనైజేషన్లు గెలిపిస్తున్నాయని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కొరవడిందని దేశ సంపదంత కొంతమంది కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. మరి సమ సమాజ నిర్మాణం కోసం ఎస్ఎఫ్ఐ అహర్నిశలు పనిచేస్తుందని తెలిపారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తోందని అందరికీ విద్య, అందరికీ ఉద్యోగం వచ్చేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సెంట్రల్ యూనివర్సిటీ నాయకులు ముస్తఫా, శివ, విజయ్, ఓము, వంశి తదితరులు పాల్గొన్నారు.

నేడు సివిల్ సప్లయ్ హమాలీ సంఘం రాష్ట్ర మహాసభలు

సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మాట్లాడుతున్న ఆర్‌వి.నాయుడు, నాగేంద్రకుమార్

అనంతపురంలోని గణే నాయక్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల సంస్థ రాష్ట్ర హమాలీ యూనియన్ (సిఐటియు) 5వ మహాసభలు నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్‌వి నాయుడు, ఎస్.నాగేంద్రకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాసభలకు పౌర సరఫరాల సంస్థ హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరరావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతారన్నారు. ఈ మహాసభల్లో మూడేళ్లగా సాగిన పోరాటాలను సమీక్షించి, రాబోయే మూడేళ్ల కర్తవ్యాలు, ఉద్యమ ప్రణాళికలను చర్చించి నిర్ణయించుకోనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మూడు నెలల్లో అన్నిరకాల హమాలీలకు సమగ్ర చట్టం తీసుకురావాలన్నారు. స్కూలు పిల్లలకు సన్నబియ్యం అందించాలని 25 కిలోల బియ్యం ప్యాకెట్లను సివిల్ సప్లై గోడౌన్ల ద్వారా పంపిణీ చేస్తోందన్నారు. దీనివల్ల రేషన్ సరఫరా సమయంలో పాఠశాలలకు బియ్యం సక్రమంగా చేరడం లేదన్నారు. దీంతో హమాలీలు రెండుసార్లు తిరగాల్సి వస్తోందన్నారు. అలాగే పనికితగ్గ వేతనం చెల్లించాలన్నారు. హమాలీలకు ఇఎస్ఐ అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా గోడౌన్లలో కార్మికులకు వసతి గదులు ఏర్పాటు చేయాలని, ప్రతినెలా 10వతేదీలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టండి

ప్రజాశక్తి - గుంతకల్లు

శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్ళు రహదారి లోని రైల్వే అండర్ బ్రిడ్జి ను అదేవిధంగా బళ్లారి,ధర్మవరం రోడ్లలోని రైల్వే లెవెల్ క్రాసింగులను అండర్ బ్రిడ్జిలుగా మార్చే పనులను వెంటనే చేపట్టాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కోరారు. ఈ మేరకు సోమవారం రైల్వే డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తాను కలిసిన వారు సమస్యను వివరించారు. కసాపురం రోడ్డులోని రైల్వే బ్రిడ్జ ఇరుకుగా ఉండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా ధర్మవరం రోడ్డు లోని లెవెల్ క్రాసింగ్ మరియు బళ్లారి రోడ్డులోని లెవెల్ క్రాసింగ్ స్థానాల్లో అండర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని చెప్పారు. రోటరీ క్లబ్ నుండి రైల్వే ట్రాక్ అవతల ఉన్న కాలనీల ప్రజలకు, బర్మశాల కాలని ప్రజల సౌకర్యార్థం రైల్వే ట్రాక్ వద్ద నడక వంతెనలు ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు స్పందించిన డిఆర్ఎం ఈ సమస్యలపై నివేదికలను రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు,ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

ఎప్పుడు వస్తారో... ఎప్పుడు వెళతారో...?

ఇష్టారాజ్యంగా సచివాలయ సిబ్బంది-పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - కుందుర్పి

మండలంలోని ఎర్రగుంట గ్రామ సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కార్యాలయానికి ఎప్పుడు వస్తారో... ఎప్పుడు వెళతారో అర్థం కాక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. సోమవారం రోజు కార్యాలయంలో సిబ్బంది ఉంటారని తెలిసి వస్తే ఇక్కడ అధికారులు అందుబాటులో లేరని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విధి నిర్వహణలో గ్రామ సచివాలయ సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవటంతో వారి ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. సిబ్బంది ఎక్కడికి వెళ్లారని అడగగా ఎంపీడీవో కార్యాలయంలో విధులకు హాజరయ్యారని ప్రజలకు మాయమాటలు చెప్పి పంపిస్తున్నారని అంటున్నారు. సచివాలయానికి వచ్చిన సిబ్బంది కూడా మూడు గంటల కే కార్యాలయం తలుపులు మూసి వెళు

దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు, అధికారుల కోసం వేచి చూస్తున్న లబ్ధిదారులు

తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంపై ఇఒఆర్‌డిని వివరణ కోరగా కార్యాలయంలో ఐదు గంటల వరకు సిబ్బంది తప్పనిసరిగా విధులు నిర్వహించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

విలేకరిపై దాడి అమానుషం

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
జిల్లా వ్యాప్తంగా నిరసనలు
నిందితులను అరెస్టు చేయాలంటూ డిమాండ్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

శ్రీసత్యసాయి జిల్లాలోని చిలమత్తూరు ప్రజాశక్తి విలేకరి శంకర్‌పై జరిగిన దాడి అమానుషమని దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజాశక్తి విలేకరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ వేణుగోపాల్ మాట్లాడుతూ, విలేకరులపై దాడి చేయడం అమానుషమన్నారు. ఈ చర్య ప్రజా ప్రతినిధులకు సిగ్గుచేటు అన్నారు. మండలంలో రూ. 45 లక్షలతో సిసి రహదారులు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. రహదారులను నాసిరకంగా, నిర్మిస్తున్నారని ప్రజాశక్తి విలేకర్ శంకర్ వార్త రాస్తే దీన్ని ఓర్వలేని టిడిపి సీనియర్ నాయకుడు కాంట్రాక్టర్ నాగరాజు యాదవ్ తన అనుచరులతో శంకర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులు అసభ్యంగా దుర్భాషలాడి బెదిరించారన్నారు. శంకర్ కు సంబంధించిన ద్విచక్ర వాహనాన్ని దౌర్జన్యంగా తీసుకువెళ్లి ఫోన్ ద్వారా ఆయనను బెదిరించారన్నారు. అంతేకాకుండా విలేకరి శంకర్ పై నాగరాజు యాదవ్, ఆయన కుమారుడు, తన అనుచరులతో దారి కాచి విచక్షణ రహితంగా కర్రలతో దాడి చేయడం అమానుషమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్యాం ప్రసాద్ ను కలిసి వినతి పత్రం సమర్పించామన్నారురు. స్పందించిన కలెక్టర్ పాత్రికేయులపై దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి డెస్క్ ఇన్‌ఛార్జి శివ, జిల్లా ఇన్‌ఛార్జి శ్రీనివాసులు, పాత్రికేయులు పుట్టపర్తి బసప్ప, మహేష్, బుక్కపట్నం శ్రీనివాసులు, కొత్తచెరువు శ్రీరాములు, లక్ష్మీనారాయణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

చిలమత్తూరు మండలంలో ప్రజాశక్తి విలేకరిపై దాడి చేయడం అమానుషమని సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, రైతు సంఘం నాయకులు జంగాలపల్లి పెద్దన్న పేర్కొన్నారు. ఈ మేరకు వారు సోమవారం కలెక్టరేట్ లో కలెక్టర్ ను కలిసి ప్రజాశక్తి పాత్రికేయుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సత్య సాయి జిల్లాలో విలేకరులపై దాడులు పెరిగిపోయాయన్నారు. విలేకరులపై ఇలాంటి దాడులు పునరాగం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

దాడి దారుణం

చిలమత్తూరు : ప్రజాశక్తి విలేకరి శంకర్ పై దాడి చేసిన టీడీపి నాయకులు నాగరాజు యాదవ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో చిలమత్తూరు తహాశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం డీటీ జగన్నాథ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో టిడిపి ఆగడాలు అదికమయ్యాయని విలేకర్ల పై దాడి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని విమర్శించారు. ఇది రాజ్యంగంపై జరిగిన దాడి అన్నారు. ఎమ్మెల్యే

చిలమత్తూరు తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

నందమూరి బాలక్రిష్ణ నియోజక వర్గంలో ఇలాంటి ఘటన జరుగుతుంటే ఆయన స్పందించక పోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రజాసామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛను కాపాడల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉంటుందని అన్నారు. అవినీతీపై ప్రశ్నిస్తే విలేకర్ల పై దాడి చేయడం దారుణం అన్నారు. ఉన్నత అధికారులు స్పందించాలన్నారు. రోడ్డు నిర్మాణ పనులపై విచారణ చేపట్టాలని క్వాలిటీ చెక్ చేయాలని అన్నారు. నిందితులపై వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేష్, రామచంద్ర, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ ఐ ఆర్ నమోదు : ప్రజాశక్తి విలేకరి శంకర్ పై జరిగిన దాడిపై చిలమత్తూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మునీర్ అహ్మద్ తెలిపారు. నాగరాజు యాదవ్,అతని కుమారుడు హరీష్ యాదవ్ విలేకరి శంకరప్పను అడ్డగించి సెల్ పోన్, ద్విచక్రవాహనం లాక్కొని దాడికి పాల్పడ్డారని అన్నారు. శంకర్ శరీరంపై దాడి తాలుకు గాయాలున్నాయని అన్నారు. ఈ మేరకు బాధితుడు ఎన్ శంకరప్ప ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

హిందూపురం : సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రాతినిథ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గంలోనే జర్నలిస్టులకు రక్షణ కరువైందని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. చిలమత్తూరు మండల ప్రజాశక్తి విలేకరిపై టిడిపి నాయకుడు నాగరాజ్ యాదవ్ ఆయన కుమారుడు హరీష్ చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. దాడికి నిరసనగా హిందూపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు జర్నలిస్టులు నల్ల బ్యాడ్జిలు ధరించి, నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహసిల్దార్ వెంకటేసుకు వినతిని అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ, విలేకరులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకువచ్చినప్పటికీ అవి కాగితాలకే పరిమితం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఎవరు ఉంటే వారు జర్నలిస్టుల పైన దాడులు చేయడం సర్వసాధారణమైందన్నారు. ఈ విషయంపై బాలకృష్ణ స్పందించి దాడి చేసిన నాగరాజు యాదవ్ అతని కుమారుడు హరీష్ లను అరెస్టు చేయించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా పార్టీ నుంచి నాగరాజు యాదవ్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నాగరాజ్ యాదవ్ ఇప్పటివరకు ఏ అభివృద్ధి పనులు చేపట్టారో ఆ పనులు అన్నింటి పైన విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటాం : విద్యార్థిసంఘాలు

ప్రతిక్షణం ప్రజా సమస్యలపై అక్షర పోరాటం చేస్తున్న జర్నలిస్టులకు విద్యార్థి సంఘాలు అండగా ఉంటాయని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. చిలమత్తూరు ప్రజాశక్తి విలేఖరి శంకర్ పై జరిగిన దాడిని వారు ఖండించారు. ఈ విషయంపై హిందూపురం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇది టిడిపి నాయకులు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జర్నలిస్టుల పైన దాడులు జరిగితే ఖండించడంతోపాటు అండగా ఉంటామని అన్నారు. అధికారంలోకి రాగానే అవినీతికి పాల్పడుతూ, దీనిని ప్రశ్నించిన పాత్రికేయులపై దాడులు చేయడం సమంజసం కాదన్నారు. విచక్షణ కోల్పోయి విచక్షణ రహితంగా దాడి చేసిన నాగరాజ్ యాదవ్ ఇతని కుమారుడు హరీష్ లపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు వారి హక్కుల కోసం చేసే ప్రతి ఆందోళనలకు విద్యార్థి సంఘాలు పూర్తి మద్దతు పలుకడంతో పాటు వారికి అండగా నిలుస్తామన్నారు. ఈ సమావేశంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు బాబావలి, కదిరిష్ కదిరిష్, రవికుమార్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మీ ఆదరణ 'అనంతం'

రెవెన్యూ క్రీడా ఉత్సావాల విజయవంతానికి కృతజ్ఞతలు
ప్రభుత్వం గర్వపడేలా రెవెన్యూ ఉద్యోగులు సేవలు అందిస్తాం
ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

విలేకరులతో మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

7వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం చేయడంలో ఉమ్మడి అనంతపురం జిల్లావాసుల ప్రేమాధరణ అనంతమైనది ఆంధ్రప్రదేశ్ రెవన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్ అన్నారు. 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో సోమవారం రెవెన్యూ సర్వీసెస్ ఆధ్వర్యంలో అనంతపురం నగరం కృష్ణ కళామందిరంలో కృతజ్ఞత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7వ క్రీడా ఉత్సవాలు ఎంతో గొప్పగా ఆదరించి విజయవంతం చేసినందుకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. 6 క్రీడా ఉత్సవాల కంటే మిన్నగా అనంతపురం అందించిన ఆథిద్యం, ప్రేమాదరణ సహాయ సహకారాలు ఆదర్శనీయమన్నారు. రాయలసీమలో క్రీడా ఉత్సవాలు నిర్వహిస్తామన్నప్పుడు రెవెన్యూ ఉద్యోగ క్రీడాకారులు అనేక ఆలోచనలతో వచ్చారని, కానీ ఇక్కడి ప్రజా ప్రతినిధులు, అధికారులు, దాతలు ఉద్యోగులు, ప్రజలు చూపిన అప్యాయత అందరినీ ఆకర్షించిందన్నారు. కలెక్టర్ ఓ.ఆనంద్ నేతృత్వంలో అధికార యంత్రాంగం రెవెన్యూ కుటుంబం ఎంతో శ్రమించి విజయవంతం చేశారన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మూడు రోజుల పాటు భోజన సదుపాయాలు కల్పించి వెనుకుండి నడిపించారని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యేలు, ఎంపీలు, క్రీడాకారులతో పాల్గొని క్రీడా స్ఫూర్తిని పెంపొందించి ప్రోత్సహించిన తీరు ఆదర్శంగా నిలిచిందన్నారు. మూడు రోజులపాటు సెలవులు, 2 రోజులు ప్రత్యేక సెలువులు కల్పించి రెవెన్యూ క్రీడా ఉత్సవాలు జరుపుకునేందుకు ప్రత్యేక జిఓ జారీ చేసి ప్రోత్సహించారని తెలిపారు. శాశ్వతంగా రెవెన్యూ క్రీడా ఉత్సవాలు జరుపుకునే విధంగా ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడం, రెవెన్యూ డే జరుపుకోవడానికి నిధులు కేటాయించి జిఓ జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి కలెక్టర్లు, ఓ.ఆనంద్, శ్యాం ప్రసాద్, జాయింట్ కలెక్టర్‌లు శివ నారాయణశర్మ, మంత్రి మౌర్య భరత్వాజ్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్‌లు, ఆర్‌డిఓ, తహాశీల్దార్‌లు, వైద్యం, ఆర్‌డబ్ల్యూఎస్, పోలీస్, ఐసిడిఎస్, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులు అందించిన కృషి మరువలేనిదన్నారు. రెవెన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్ నుంచి, తహాశీల్దార్, డిటీ, ఆర్ఐ, విఆర్ఓ, విఆర్‌ఏ, అందరూ కమిటీలుగా ఏర్పడి నాలుగు రోజుల పాటు రెవెన్యూ ఉత్సవాలను సమిష్టిగా పని చేసి విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారని వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. సిఎస్ఆర్ ఫండ్ కింద సహాయం చేసి వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. రెవెన్యూ శాఖకు ఇంత ఆదరణ అందించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏ శాఖకు లేని ఆదరణ రెవెన్యూ శాఖకు చూపినందుకు ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా.. ప్రజలు ఆశీర్వదించేలా ప్రతి రెవెన్యూ ఉద్యోగీ ఇది గుర్తించుకుని గర్వపడేలా పని చేయాలని సూచించారు. రెవెన్యూ సర్వీసెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్‌రావు మాట్లాడుతూ జిల్లా నాయకత్వంపై ఎంతో నమ్మకంతో రెవెన్యూ క్రీడా ఉత్సవాలు జరపడంలో రాష్ట్ర నాయకత్వంలో కీలక పాత్ర పోషించిందన్నారు. దిగ్విజయవంతంమైన క్రీడా ఉత్సవాలు తాము భాగస్వామి అయినందుకు ఆనందంగా గర్వంగా ఉందన్నారు. రెవెన్యూ సర్వీసెస్ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ క్రీడా ఉత్సవాల్లో మహిళా ఉద్యోగినిలు 500 మంది పాల్గొన్నారని ప్రభుత్వ ప్రోత్సహంతో సాధ్యమైందన్నారు. మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ సెలువులు సర్వీస్ మొత్తంలో వినియోగించుకునేలా ప్రత్యేక జీఓ జారీ చేసిన ముఖ్యమంత్రి మహిళా ఉద్యోగినులు రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనుపమ, సత్యసాయి జిల్లా కార్యదర్శి మైనుద్దీన్, రాష్ట్ర నాయకురాలు సురేఖారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంతకల్లు

మున్సిపల్ అవుట్ సోర్సింగ్,కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిఐటియు,ఏఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద టెంటు వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే నరసయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీలో గత 25ఏళ్లుగా కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులుగా పని చేస్తూన్న వారిని విధుల నుండి తొలగించారన్నారు. వారి కుటుంబాలు కార్మికుల వేతనం మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు. కావున వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని దరఖాస్తులు ఇచ్చామన్నారు. 11 మంది కార్మికుల్లో 8 మంది రిటైర్డ్ కాగా ముగ్గురు మరణించారని చెప్పారు. వారి కుటుంబంలో ఒకరిని పనిలోకి తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు నాలుగు నెలల నుండి పనిముట్లు ఇవ్వలేదని, పెండింగ్లో ఉన్న బట్టలు,చెప్పులు,నూనె వంటి వాటిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ల నాయకులు జె,నరసయ్య, జగదీష్, రంగనాయకులు, చిన్న, కొండయ్య, నాగరాజు, దాసు తదితరులు పాల్గొన్నారు.

చెరువులకు నీటి విడుదలలో అలసత్వం

ప్రజాశక్తి - పుట్లూరు

చెరువులకు నీటి విడుదలలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని దీంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త శైలజనాథ్ విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడతుఊ చెరువులకు నీటి సరఫరా విషయంలో అధికారుల అలసత్వం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు సుబ్బరాయ సాగర్ నుంచి నీటిని తక్షణం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మంగళవారం అనంతపురం హెచ్చెల్సీ ఎస్ఈ కార్యాలయం వద్ద అధికారులను కలవనున్నట్లు ఆయన చెప్పారు. చెరువులకు నీటి విడుదల విషయంలో అధికారులకు ముందుచూపు లేకపోవడం వల్ల ప్రజలు తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. భూగర్భజలాలు అడుగంటి పోవటం వల్ల రైతులు నష్టపోతారన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు, రైతులు అందరూ ఐక్యంగా ప్రజా సమస్యకు బలమైన స్వరం కల్పించాలని కోరారు.

'డయల్ యువర్ ఎపిఎస్‌పిడిసిఎల్'కు స్పందన

ప్రజాశక్తి-అనంతపురం

వినియోగదారులతో మాట్లాడుతున్న సిఎండి

విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న డయల్ యువర్ ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. సోమవారం ఎపిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి 76 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకొచ్చారు. గత సోమవారం నిర్వహించిన డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా నమోదైన 87 సమస్యల్లో 62 సమస్యలను ఇప్పటికే పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ పి.అయూబ్‌ఖాన్, డైరెక్టర్ కె.గురవయ్య, డైరెక్టర్,ఫైనాన్స్ (ఎఫ్‌పి) కె.రామమోహన్‌రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణాదేవి, కె.ఆదిశేషయ్య, పి.సురేంద్రనాయుడు, ఎం.మురళీకుమార్, జనరల్ మేనేజర్లు సిహెచ్ రామచంద్రరావు, జి.చక్రపాణి, డి.సురేంద్రరావు, సి.ప్రసాద్, వై.వెంకటరాజు, పి.భాస్కర్‌రెడ్డి, డి.జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ఎఎన్ఎంలకు టైంస్కేల్ అమలు చేయాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

రాష్ట్రవ్యాప్తంగా 2వ ఎఎన్ఎంల టైం స్కేల్ అమలుకు ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2వ ఎఎన్ఎంల హక్కుల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అలాగే అక్రమ బదిలీల రద్దు, జిఒ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, యూనిఫామ్ అలవెన్స్, ఇన్సెంటివ్‌లు, హెచ్ఆర్ పాలసీ అమలు, వేతన కోతల రద్దు, రెగ్యులరైజేషన్ వంటి ప్రధాన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 2వ ఎఎన్ఎం నాయకులు ప్రభావతి, బాలనాగమ్మ, లీలావతి, రేవతి, చిన్న సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి డ్యాకుమెంట్లు పోయినది

అనంతపురం జిల్లా, తాడిపత్రి పట్టణంలో డోర్ నంబరు 1/531-2 ఇంటిలో నివసించు బోడుగల శంకరముని S/o బోడగల మునిస్వామి, అనే నేను 2025 సంవత్సరం సెప్టెంబర్ 2వ తారీకు రోజున జెరాక్స్ షాపు నందు జెరాక్స్ చేయించుకొని ఇంటికి వస్తుండగా మా స్థలము ఒరొజినల్ రిజిస్టర్ లింక్ డ్యాకుమెంట్ పోగొట్టుకు పోయినాయి అనంతపురం జిల్లా, తాడిపత్రి ఎస్.ఆర్.ఓ రిజిస్టర్డ్ కాబడిన డ్యాకుమెంట్ నంబర్ 85/2008 ఎవరికి అయిన దొరికినచో ఈ క్రింది నంబర్‌కి తెలుపవలసినదిగా మనవి. ఫోన్ నంబర్ : 9848320424

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE (EXCISE COURT), ANANTAPURAMU
O.S. No: 564/2024

Between:

Canara Bank. (Rep by its authorized officer, Manager, Canara Bank, Singanamala Branch, Singanamala Mandal, Ananthapuramu Dist).
...Plaintiff

AND

M.Mallikarjuna and another ...Defendants

Notice to Defendant No:2

D2: M.Yellappa S/o Pedda Siddappa, Residing at P.Jalalpuram (V), Singanamala (M), Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 28-1-2026వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

K RAMESH BABU,
Advocate, Anantapuramu
Cell:9398549442

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, ANANTAPUR.
E.P. No: 43/2024 in OS No: 269/2012

Between:

M/s. Margadarsi Chit Fund (P) Ltd.,Kadapa
....Petitioner/D.Hr

AND

T.Lakshmi Devi & Others
...Respondents/J.Drs

To,
J.Dr.3: P.Sudarsan Rao S/o P. Nadipi Hanumanthu Prop. Of M/s Sudheer Enterprises, Gulzarpet, Anantapur city Residing at D.No:9/128, Gulzarpet, Anantapur City.

J.Dr 03 కి Order 21 Rule 43 CPC నోటీసు

Petitioner బాకీ మొత్తం Rs.6,31,557-00 లు రాబట్టు కొనుటకు గాను మీపై దాఖలు చేసిన EP లో 03వ J.Dr అయిన మీరు 18-11-2025వ తేదీన హాజరు అగుటకు గాను వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట ఖుద్దున మీరు గానీ, మీ తరుపున వకీలు గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(By order of the court)

B. RAJASEKHAR,
Advocate for the Petitioner,
Anantapur.

పెద్దాసుపత్రిలో కార్మికుల తొలగింపు ఆపాలి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట దర్నా

ర్యాలీగా కలెక్టరేట్‌కు వస్తున్న కార్మికులు, సిఐటియు నాయకులు

ప్రభుత్వ సర్వజనాసుపత్రి, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏళ్ల తరబడి పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు, సూపర్‌వైజర్ల తొలగింపులను తక్షణమే ఆపాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్‌వి.నాయుడు, ఎస్.నాగేంద్రకుమార్, నగర కార్యదర్శి ముత్తుజా డిమాండ్ చేశారు. అక్రమ తొలగింపులను నిరసిస్తూ సర్వజనాసుపత్రి, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి పారిశుధ్యం కార్మికులు, సూపర్‌వైజర్లు కలిసి సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు ఎంఒయు నిబంధనకు విరుద్ధంగా 49ఏళ్ల వయో పరిమితి కుధించి తొలగిస్తామంటూ ఏజెన్సీ వ్యవహరించడం అన్యాయంగా ఉందన్నారు. సూపర్‌వైజర్లకు డిగ్రీ విద్యార్హత ఉండాలంటే కొత్త నిబంధన విధించి తొలగిస్తున్నారని తెలిపారు. కొత్త నిబంధనలు కొత్తగా నియామకాలకు వర్తింపజేయాలన్నారు. కానీ ఇది వరకే ఏళ్ల తరబడి ఈ వృత్తిని నమ్ముకుని ఆధారపడి జీవిస్తున్న కార్మికులను, ఉద్యోగుల పట్ల కాదని కోరారు. ప్రభుత్వం కలుగజేసుకుని పారిశుధ్య కార్మికులు, సూపర్‌వైజర్ల తొలగింపులు నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వందలాది మంది కార్మికులు వీదుల పాలై వారి కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యే ప్రమాదం ఉందన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు స్పదించి కార్మికులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎటిఎం.నాగరాజు, నగర అధ్యక్షులు వెంకటనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్టీఆర్ శీనా, జిల్లా కమిటి సభ్యులు ఆజాం బాషా, సర్వజనాసుపత్రి పారిశుధ్య కార్మికుల యూనియన్ నగర కార్యదర్శి నల్లమ్మ, సూపర్‌వైజర్ వైజర్స్ యూనియన్ అధ్యక్షులు రామాంజి, కార్యదర్శి లక్ష్మణ్, ప్రేమిల, రేఖ తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణపేరుతో రైతులను మోసం చేస్తే సహించం

ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్. రాయుడు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

సమావేశంలో మాట్లాడుతున్న బిహెచ్ రాయుడు

పరిశ్రమల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి రైతులను మోసం చేసేందుకు పూనుకుంటే సహించేది లేదని ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు హెచ్చరించారు. బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం కంబదూరు మండలం పరిధిలోని కర్తనపర్తి, కొత్తపల్లి, చెన్నేపల్లి, గూళ్యం గ్రామాల్లో రైతులతో కలిసి పర్యటించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి భూసేకరణపై చర్చించారు. ఈసందర్భంగా బిహెచ్ రాయుడు మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టానికి అనుగుణంగా భూములు సేకరించాలన్నారు. అలాకాకుండా సోలార్, ఎరోస్పెస్, సెజ్‌ల పేరుతో వేలాది ఎకరాలు రైతుల భూములను బలవంతంగా తీసుకునేందుకు కుట్రాలు చేయడం అన్యాయమన్నారు. రైతుల నుంచి సేకరించిన భూములను ఆయా కంపెనీలు వివిధ బ్యాంకుల్లో తనఖా పెట్టి రూ.కోట్లు రుణం తీసుకుంటోందన్నారు. ఇందుకు ఎవరు జావాబుదారిగా ఉంటారని ప్రశ్నించారు. రైతుల నుంచి వ్యవసాయ పొలాలను దూరం చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. సోలార్ కంపెనీలకు ఎకరాకు ఏడాదికి రూ.30వేల ప్రకారం 30ఏళ్లు లీజ్‌కు తీసుకుంటామని నమ్మబలుకుతూ మోసం చేయడం సమంజసం కాదన్నారు. కావున వెంటనే బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో రైతులు నాగరాజు, రాము, సుంకన్న, నగేష్, సతీష్, వీరాంజనేయులు, రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

సెల్‌టవర్‌ను తొలగించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుంతకల్లు

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

పట్టణంలోని తిలక్ నగర్ రజక వీధి ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఎయిర్టెల్ టవర్ ను తొలగించాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు వారు ఆ ప్రాంత వాసులతో కలిసి సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అసిస్టెంట్ కమిషనర్ మల్లెల లక్ష్మీదేవి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలోని తిలక్ నగర్, రజక వీధి ప్రాంతంలో నీలకంఠ రెడ్డి అను వ్యక్తి ఇంటిపై ఎయిర్టెల్ సెల్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. చుట్టుపక్కల ఉన్న ప్రజలకు, సమీపంలోని కిండర్ గార్డెన్ ప్లే స్కూల్ లో చదువుచున్న చిన్న పిల్లలకు, వృద్ధులకు రేడియేషన్ ప్రభావం తగిలి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. టవర్ ను తొలగించాలని ఆ ప్రాంత ప్రజలు నెల రోజుల నుండి మున్సిపల్ కమిషనర్‌కు, కలెక్టర్ కు వినతి పత్రాలు ఇచ్చినా పనులు అదేవిధంగా కొనసాగుతున్నాయని విమర్శిం చారు. ఇంటి యజమాని స్వలాభం కోసం సెల్ టవర్ ను నిర్మిస్తున్నారని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, టెలికాంశాఖ అధికారులు ప్రజా అభిప్రాయం మేరకు అనుమతులను రద్దుచేసి సెల్ టవర్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆ ప్రాంత వాసులనుకలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వజ్రకరూర్ మండల కార్యదర్శి విరుపాక్షి, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు సురేంద్రబాబు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు వైటిచెరువు రమేష్, పట్టణ నాయకులు షబ్బీర్, రాము నాయక్, రజక సంఘం నాయకులు రాము, చిన్న, బుజ్జి, వీరన్న, తిలక్ నగర్ వాసులు ఉష, రాజేంద్ర, భాష, లక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మాట్లాడుతున్న కలెక్టర్ ఓ.ఆనంద్

స్కానింగ్ కేంద్రంలో ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. సోమవారం పిసి, పి యన్ డి టి ఆక్ట్ అమలుపై జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రొప్రియేట్ అథారిటీ కమిటీ మీటింగ్ సోమవారం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 185 స్కానింగ్ సెంటర్ పనిచేస్తున్నాయని ఈ కేంద్రాలలో చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ చర్యలకు పాల్పడిగే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో స్కానింగ్ కేంద్రాలపై నిరంతర గట్టినిగా ఉంచాలని ఆదేశించారు అదేవిధంగా డిసెంబర్ నెలాఖరులోగా అన్ని స్కానింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపాలను గుర్తించి నిబంధనలు ఉల్లంఘించిన కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా లో పని చేస్తున్న సహాయ పునరుత్పత్తి కేంద్రాల పని తీరు పై సమీక్ష చేశారు. జిల్లా లో ఆడపిల్లలు ప్రాముఖ్యత వారి చదువు, సాధికారతపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఇ బి దేవి , డిఎస్పి మహబూబ్ బాషా, స్త్రీ వైద్య నిపుణులు శంషాద్ బేగం, స్వచంద సంస్థ ప్రతి నిధులు ఆర్డీటీ డాక్టర్ దుర్గేశ్, రెడ్స్ భానుజా డెమో విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయానికి పటిష్ట భద్రత

ఆలయం వద్ద పోలీసుల బందోబస్తు

తాడిపత్రి రూరల్ : కార్తీకమాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని తాడిపత్రి పెన్నానది తీరాన వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తాడిపత్రి పట్టణ, రూరల్ సిఐలు తెలిపారు. విశేషమైన మూడో సోమవారం తెల్లవారుజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారన్నారు. దీంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి నిఘ ఉంచామన్నారు. బందోబస్తులో తాడిపత్రి పట్టణ, రూరల్ సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలల బస్సుల తనిఖీ గడువు పెంచాలి

ప్రజాశక్తి-అనంతపురం

ఎడిపిఎస్ఎ జిల్లా అధ్యక్షులు గోపాల్‌రెడ్డి

వినతిపత్రం అందజేస్తున్న ఎడిపిఎస్ఎ నాయకులు

ప్రయివేట్ పాఠశాలల బస్సుల్లో తనిఖీ చేసేందుకు అధికారులు గడువు పెండాలని జిల్లా ప్రయివేట్ స్కూల్ అసోసియేషన్ (ఎడిపిఎస్ఎ) జిల్లా అధ్యక్షులు గోపాల్‌రెడ్డి కోరారు. ఈమేరకు సోమవారం జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో ఆఫీసర్ వీర్రాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఆ చర్యలు కొనసాగుతున్నందున నవంబర్ 15వ తేదీని తుది గడువుగా పరిగణించకుండా తమకు కొంత సమయం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడిపిఎస్ఎ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, నగర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, సభ్యులు రాజా, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా ఉద్యమం'తో ప్రభుత్వం మెడలు వంచుదాం

'పోస్టర్ల' ఆవిష్కరణలు శైలజనాథ్

ప్రజాశక్తి-పుట్లూరు

పుట్లూరులో పోస్టర్లను విడుదల చేస్తున్న వైసిపి నాయకులు

ప్రజాఉద్యమం పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం మెడలు వంచుదామని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త శైలజనాథ్ అన్నారు. ఈనెల 12న శింగనమలలో చేపట్టనున్న ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు. ఈసందర్భంగా శైలజనాథ్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ఆలోచనను చంద్రబాబు మార్చుకునేలా ఉద్యమం చేపట్టాలన్నారు. రచ్చబండ ద్వారా కోటి సంతకాల సేకరణ చేపడుతున్నామని చెప్పారు. ఈ ఉద్యమాలు చంద్రబాబుకు షాక్ తగిలేలా ఉండాలన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మోహన్ రెడ్డి, నార్పల సత్యనారాయణ రెడ్డి, జయరామ్ రెడ్డి, భాను కిరణ్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ నవంబర్ 12న వైసిపి ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రజాఉద్యమం నిరసన ర్యాలీకి సంబందించిన పోస్టర్లను సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్, నాయకులు తరిమెల గోకుల్ రెడ్డి ఎన్‌వి. నారాయణ, భాస్కర్ రెడ్డి, అలీ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు

యల్లనూరు :వైసిపి ఆధ్వర్యంలో ఈనెల 12న చేపటనున్న ప్రజాఉద్యమం పోస్టర్లను సోమవారం స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. వైసీపీ రాష్ట్ర మహిళా ప్రతినిధి పద్మావతి, మండల కన్వీనర్ శివ శంకర్ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు దొడ్లో కిరణ్ కుమార్, అనుపురి సుబ్బయ్య జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి విష్ణు నారాయణ, వనం రవికుమార్, చిలమకూరు సర్పంచి నాగరాజు, కల్లూరు సూర్యనారాయణ, సింగవరం సర్పంచ్ జమాల్, అశ్వర్థ రెడ్డి కమలాకర్ రెడ్డి ఎంపీటీసీ తిమ్మోటి,నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

నార్పల : ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను ఎట్టిపరిస్థితుల్లో ఆపాల్సిందే అని వైసిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి అన్నారు. ఈనెల 12వతేదీన నిర్వహించనున్న ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను వైసిపి మండల కన్వీనర్ ఖాదర్ వలిఖాన్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నాగేశ్వరావు, బీసీ సెల్ అధ్యక్షుడు పట్నం ఫణీంద్ర, ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి సాకే రామాంజనేయులు, నార్పల అబ్జర్వర్ ముచ్చుకుంటపల్లి వెంకటనారాయణరెడ్డి, జిల్లా యువజన నాయకులు గవ్వల సాయి, సోహైల్, అబ్జర్వర్లు గోపాల్‌రెడ్డి, శంకరయాదవ్, రంగారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ అమీర్, మన్నీల శివయ్య, మోహన్, ఈడిగ రవీంద్ర, కుళ్లాయప్ప, ఆదినారాయణ, రఫీ, కళ్యాణ్, బయన్న, బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థికి సన్మానం

మహమ్మద్ ఆసీఫ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గుత్తి : ఎస్‌కెయు ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైన శ్రీసాయి డిగ్రీ కళాశాలలో బిబిఎ మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్.మహమ్మద్ ఆసీఫ్‌ను సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీసాయి క్యాంపస్ సిఇఒ ఎ.శ్రీరాములు, ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లురెడ్డి, పిఆర్ఆర్ ఎంబిఎ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపేలా వారిని సన్నద్ధం చేస్తున్న కళాశాల పీడీ కె.రవికుమార్ కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థికి శాలువా కప్పి సన్మానించి నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమం అధ్యాపకులు, బోధినేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ

తాడిపత్రి రూరల్ : ఎన్నో ఏళ్లుగా పంచాయతీ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు త్వరలోనే పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించేందుకు అధికారులు అంగీకరించినట్లు సిఐటియు నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ కార్మికుల పిఎఫ్, ఇఎస్ఐ, తదితర సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ పజిల్‌బాషాలో చర్చించగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఇందుకు సిఐటియు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో సిఐటియు నాయకులు ఉమాగౌడ్, నరసింహారెడ్డి, హనుమంతురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటిలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

శింగనమల : బుక్కరాయసముద్రం మండల పరిధిలోని ఎస్ఆర్ఐటిలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను సోమవారం ప్రారంభించారు. ఈనెల 14వరకు నిర్వహించే కార్యక్రమంలో అధ్యాపకులలో డేటా విశ్లేషణ, డేటా విజువలైజేషన్ రంగాలలో నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ బాలకఋష్ణ, వైస్ ప్రెసిడెంట్ రంజిత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ త్రాసుల తనిఖీ

బెలుగుప్ప : మండలంలోని చౌకడిపోల్లో వాడుతున్న డిజిటల్ త్రాసులను ఇన్స్‌పెక్టర్ వైదిశంకర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా చౌకడిపోలో వాడుతున్న డిజిటల్ త్రాసులను పరిశీలించి సీల్ వేసి ఆన్‌లైన్ సర్టిఫికెట్లను జారీచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ చౌకడిపోలు 39 ఉండగా 37 దుకాణాలకు సంబంధించిన వారు మాత్రమే సీల్ వేయించుకున్నారన్నారు. మిగిలిన వారు తప్పనిసరిగా సీల్ వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల మెడికల్ కళాశాల ఫర్నిచర్ తరలింపు దారుణం

మాట్లాడుతున్న వై.రాజశేఖర్‌రెడ్డి

పామిడి : పులివెందుల మెడికల్ కళాశాల ఫర్నిచర్ తరలించడం దారుణం వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం దగ్గర వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్యవిద్యను ప్రైవేటుపరం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. పేదల పక్షాన పోరాటం చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం పదివేలకు పైచిలుకు విలేజ్ క్లినిక్‌లు, 550 అర్బన్ హెల్త్ సెంటర్లు, 150 పెద్ద ఆసుపత్రులు, 17 మెడికల్ కళాశాలలు నిర్మిస్తే కూటమి ప్రభుత్వం కొత్త నిర్మాణాలు చేపట్టకపోగా ఉన్న ఆసుపత్రులకు నిధులు ఇవ్వడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వైద్యాన్ని ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దేవేంద్ర, సుభాష్ రెడ్డి, గాదిలింగ, అనుష్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన ఆర్‌డిటి స్థలాన్ని కాపాడండి : వైసిపి


వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

నార్పల : మండలంలోని నాయనపల్లి గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో ఉన్న 110 సర్వే నెంబర్ లో గల 12 సెంట్ల స్థలాన్ని ఆర్టీసీ స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని వైసిపి నాయకులు కోరారు. ఈ మేరకు ఆపార్టీ మండల కన్వీనర్ ఖాదర్ వలి ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా మండల డిప్యూటీ తహశీల్దార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. రెవిన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని కాలనీవాసుల అభివృద్ధి కొరకు కేటాయించిన 110 సర్వే నెంబర్లో గల 12 సెంట్ల స్థలానికి కొలతలు వేసి హద్దులు చూపి ఆర్టీటీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్నం ఫణీంద్ర, సాకే రామాంజనేయులు, గవ్వల సాయి, సోహెల్ తన్వీర్, దంతాని రాముడు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎఎస్పీ మృతి

బెలుగుప్ప: టిడిపి సీనియర్ నాయకుడు రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ షేక్షావలి (67) ఆదివారం అర్ధరాత్రి గుండె పోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, చమన్ కుమారుడు ఉమర్ ముక్తార్, మల్లికార్జున, పెద్దతిప్పయ్య, స్థానిక టిడిపి నాయకులు శ్రీ రంగపురం గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళులు అర్పించారు. మృతుని భార్య పాషావలిని పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతోనే సంపూర్ణ ఆరోగ్యం


శ్రమదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

అనంతపురం : స్థానిక ఎస్వీ డిగ్రీ,అండ్ పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాలమేరకు సోమవారం బి. యాలేరు గ్రామ సర్పంచ్ ఎ.రేణుకమ్మ ఆధ్వర్యంలో జాతీయ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. మొదటి రోజు ప్రాథమిక పాఠశాల ఆవరణంలో వాలంటీర్లు పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎర్రిస్వామి, పంచాయతీ కార్యదర్శి మురళి,హెచ్.ఎం.చెన్నారెడ్డి. పి. ఓ లు జి.ఆనంద్ బాబు, టి.సుదర్శన్ రెడ్డి,అధ్యాపకులు ,వాలంటీర్లు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బంగారు గొలుసు అపహరణ

తాడిపత్రి రూరల్ : మహిళ మెడలోంచి బంగారు గొలుసు అపహరణకు గురైన ఘటన మండల పరిధిలోని ఆలూరు కోన వద్ద సోమవారం చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల మేరకు.. రూరల్ పరిధిలోని గన్నెవారిపల్లి కాలనీకి చెందిన లింగుట్ల లక్ష్మీదేవి కార్తీక 3వ సోమవారం కావడంతో ఆలూరుకోన గుడికి వెళ్లి తిరిగి బస్సు కోసం వస్తున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి దారి చెప్పే విషయంలో గందరగోళానికి గురి చేసి మెడలోని గొలుసు లాక్కొని వెళ్లిపోయాడు. దీంతో గట్టిగా అరిచి అక్కడున్న వారిని పిలిచేసరికి దొంగ కనిపించకుండా వెళ్లాయడని వాపోయింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.